# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 30 మార్చి 2025 పేజీలు: 7





జిల్లా ప్రజలందరికి
విశ్వావసు నామ సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

3


# మత సామరస్యానికి ప్రతీక రంజాన్



## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29, (ప్రజా జ్యోతి)** మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, ప్రతి ఒక్కరూ సో దర భావంతో మెలగాలని ఖా నాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజజ్జు పటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని జామా మసీదులో ఖానాపూర్ నియో జకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశా రు. ఈ విందులో కుల మత బే ధాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వ మతాల సారం ఒకటేన ని, ప్రతి ఒక్కరూ సోదర భావం తో కలసి పండుగలను జరుపు కోవాలని



అన్నారు. ప్రజా ప్రభు త్వం ముస్లిం సోదరుల అభి వృద్ధికి ప్రత్యేక కృషి చేస్తోంద న్నారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, చి న్నారులు తదితరులు పాల్గొన్నారు.



### నఖిలీ విత్తనాలు, గ్లైసిల్ బిటి పత్తి విత్తనాల

## అరికట్టుటపై అవగాహన

**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి)** మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గంలో కాసిపేట మండలం లోని వరిపేట మరియు పెద్దాపూర్ గ్రామాలలో నఖిలి పత్తి విత్తనాలు మరియు గ్లైసిల్ బిటి పత్తి విత్తనాలను అరికట్టుట పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు విత్తనాలను వ్యవసాయ శాఖచే అధీకృత (లైసెన్సు) పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలి అట్టి రశీదును మరియు విత్తన పాకెట్ ను పంట కాలం పూర్తి అయ్యేంతవరకు భద్రపరుచుకోవాలి. తీసుకున్న రశీదు పైన విత్తన రకం, లాట్ నెం. రేటు వివరాలు ఉండే విదంగా చూసుకోవాలి. విత్తన పాకెట్ మీద లాట్ నం. విత్తన తయారీ తేది, గడువు తేదీ చూసుకోవాలి. రైతులు లూజుగా ఉన్న సంచులలోని విత్తనాలను కొనుగోలు చేయరాదు. నకిలీ పత్తి విత్తనాలు, గ్లైపోసిట్ అనే కలుపు నాసిని మందును తట్టుకునే పత్తి విత్తనాలకు మనదేశంలో అనుమతి లేనందున అట్టి విత్తనాలను రైతులు ఎవరు సాగు చేయవద్దు. గ్లైసిల్ మందును తట్టుకునే బిటి పత్తి రకం ను సాగు చేయడం వలన భూమి ఆరోగ్యానికి, పర్యావరణానికి, మనుషులకు క్యాన్సర్ మరియు పశువుల ఆరోగ్యానికి హానికరం. గ్లైసిల్ పత్తి విత్తనాలు అమ్మిన లేదా సాగు చేసిన విత్తన చట్టం 1966, విత్తన నియమావళి 1983, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ చట్టం 1986 ప్రకారం, కావున అటువంటి వ్యక్తుల పై చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడును కావున రైతు సోదరులు ఇటువంటి విత్తనాలు సాగు చేయకూడదని రైతులకు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రమ్య, సంధ్యారాణి, రైతులు పాల్గొనడం జరిగింది.

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తాకు స్కోచ్ అవార్డు



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా రెండు స్కో చ్ అవార్డులు సొంతం చేసు కుంది. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆరోగ్య పారశాల పేరుతో కొత్త ప్రయోగం చేసి విద్యార్థులలో మంచి ఆరోగ్యాన్ని తీర్చిదిద్దా రు. ప్రతి పారశాలలో దాదాపు ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న 15 వేలమంది విద్యార్థులలో ఆరో గ్య సూత్రాలు నింపి మంచి ఆరోగ్య పార శాలలుగా తీర్చి దిద్దారు.ఇందుకుగాను ఢిల్లీలో శనివారం స్కోచ్ అవార్డు ద క్కించుకున్నారు. దీంతోపాటు గా ఐటిడిఏ పిఓ గా కొత్తగా బా ధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తా కు కూడా స్కోచ్ అవార్డు సొంత మైంది. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా ఆమె పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం గిరిజన పారశాలలో మంచి ఆరోగ్యకరమైన వాతావరణంలో తీసుకొచ్చారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గిరిజన పోషణ మిత్ర

..మిగతా 2లో



## హత్య నేరంతో సమానం
### సిఐ శశిధర్ రెడ్డి

**మందమర్రి, మార్చి 29 (ప్రజాజ్యోతి):** మందమర్రి మద్యం తాగి పట్టుబడిన వ్యక్తులకు శనివారం పట్టణ పోలీస్ స్టేషన్ వేదికగా సిఐ శశిధర్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మందమర్రి, రామకృష్ణ పూర్, కాసిపెట్, దేవాపూర్ ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించినట్లు తెలిపారు. మరికొందరిని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకున్నట్లు నలభై ఏడు మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు వారందరినీ కోర్టులో హాజరు పర్చడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం హత్య నేరంతో సమానం అని నూటికి తొంభై శాతం ప్రమాదాలు, నేరాలు మద్యం మత్తులో జరుగుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజశేఖర్, ఆంజనేయులు, శ్రీనివాస్, ఏఎస్సై మాజిద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల ఇఫ్తార్ విందు

**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి)** బెల్లంపల్లి పట్టణంలో తాజ్ వాలే మసీదులో బిఆర్ఎస్ పార్టీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. ముస్లిం మదపెద్దలతో కలిపి ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని. ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు ఈ రంజాన్ పండుగను చాలా ఆనందంగా జరుపుకోవాలని హిందూ ముస్లిం ఐక్యతను చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ బెల్లంపల్లి మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఆలీ భాయ్, టౌన్ జనరల్ సెక్రటరీ కాలిమ్ గ నాయకులు మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్,, తరుణ్, తదితరులు పాల్గొన్నారు...

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తాకు స్కోచ్ అవార్డు

**మొదటి పేజీ తరువాయి...**

పేరుతో గిరిజన క్యాంటీన్లను ఏర్పాటు చేసి మారుమూల గ్రామీణ ప్రాంతాలకు చెందిన అమాయక గిరిజనులకు మంచి మేలు రకం ఆహారాన్ని అతి తక్కువ ధరకు ఈ క్యాంటీన్ల ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నారు అంతేకాదు గిరిజన గ్రామాలలో ఉన్న ఆశ్రమ పాఠశాలలను తరచుగా తనిఖీ చేస్తూ ఎప్పటికప్పుడు పిల్లలకు మంచి పౌష్టికాహారంతో పాటు వేణు ప్రకారమహార అందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు ఎందుకు గాని శని వారం కుష్బూ గుప్త సైతం ఢిల్లీలో కోచ్ అవార్డును దక్కించుకున్నారు. గోల్డెన్ కోచ్ అవార్డు దక్కించుకున్నందుకు కుష్బూ గుప్తాకు పలువురు గిరిజన ఐటీడీఏ ఉద్యోగులు అభినందనలు తెలిపారు. కుష్బూ గుప్తాకు స్కోచ్ డెవల ప్మెంట్ ఫౌండేషన్ అండ్ ఫార్మర్ సెక్రెటరీ డాక్టర్ ఎం రామచంద్ర న్, స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కోచార్ తో పాటు వైస్ చైర్మన్ గుర్షన్ ధన్జాల్ లు ఢిల్లీలోని జకరండ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఈ స్రోచ్ అవార్డును అందజేశారు.

# తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29, (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ సుంకెట అన్వేష్ రెడ్డి అధ్యక్షతన జరిగి న విస్తృత స్థాయి సమావేశం లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. వచ్చే ఏప్రిల్ 1న గాంధీ భవన్ లో ఉదయం 10 గంటలకు తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కమిటీ సభ్యులు, జిల్లా అధ్య క్షుల కార్యవర్గ సమావేశం నిర్వ హిస్తున్నట్లు వివరించారు. తె లంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అధ్య క్షతన జరిగే ఈ సమావేశంలో పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మ హేష్ కుమార్ గౌడ్, నేషనల్ కిసాన్ కాంగ్రెస్ వైస్ – ప్రెసిడెంట్ అఖిలేష్ శుక్ల ముఖ్య అతిధు లుగా పాల్గొననున్న నేపథ్యం లో ఈ కార్యక్రమం ఏర్పాట్లపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ తల పెట్టిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ప్రచార కార్యక్రమం లో భాగంగా, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టా ల్సిన ప్రచార వ్యూహాలపై స మావేశంలో సుదీర్ఘంగా చర్చిం చారు. ఈ మేరకు రాష్ట్రవ్యా ప్తంగా రైతులకు సంబంధించి ప్రస్తుత పరిస్థితులు, వారి సంక్షే మానికి అవసరమైన కార్యాచ రణ పథకాలు, కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతం గా ప్రచారం చేసే విధానాల గు రించి సభ్యులు తమ అభి ప్రా యాలను వెల్లడించారు. త్వర లో జిల్లాల వారీగా రైతు సమా వేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియ జేశారు. ఈ సమావేశంలో తె లంగాణ కిసాన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఆదిరెడ్డి, రాష్ట్ర కా ర్యవర్గ సభ్యులు , కిసాన్ కాంగ్రె స్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఫెర్టిలైజర్ షాప్‌లో అధికారుల తనిఖీ





**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి)** కాసిపేట మండలం లోనీ ముత్యంపల్లి లోని విత్తన షాపు లను మండల టాస్క్ ఫోర్స్ టీం సభ్యులైన మండల వ్యవసాయ అధికారి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కాసిపేట తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీ లో విత్తన షాపు లు మరియు గోడౌన్ లను తనిఖీ చేసి డీలర్స్ నీ నకిలి పత్తి విత్తనాలు లేదా గ్లైపోసేట్ కలుపు మందును అమ్మినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకొని లైసెన్స్ ను రద్దు చేయడం జరుగుతుంది అని అలాగే విత్తనాలను ఎం.ఆర్.పి ధరకు మాత్రమే విక్రయించాలని, విత్తనాలు రైతులకు అమ్మేటప్పుడు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని, విత్తనాలకు సంబంధించి పీసీ లు , ఇన్వాయిస్ లు ఉంచుకోవాలని డీలర్స్ నీ హెచ్చరించడం జరిగింది. ఈ తనిఖీ లో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ప్రభాకర్, ఎస్సై ప్రవీణ్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# రాజీవ్ యువ వికాస్ స్కీం గడువు పెంచాలి

**బెల్లంపల్లి, మార్చి 29(ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ స్కీము మార్చి 17 నుండి ఏప్రిల్ 5 వరకు ముగుస్తుందని ప్రకటించినారు. యువకులు ఈ స్కీం కొరకు దరఖాస్తు చేసుకునే సందర్భంలో సైట్ కొన్ని రోజులు సరిగా పని చేయక పోవడం వలన యువకులు దరఖాస్తులు సకాలంలో సమర్పించుకోలేక పోతున్నారు.




కావున ఈ స్కీమును పొడి గించవలసిందిగా కోరడమైనది. కొత్త రేషన్ కార్డులు ఇవ్వని కారణంగా చాలామంది యువకులు ఈ స్కీము వర్తించుట అర్హత కోల్పోతున్నారు. కావున రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు చేసుకొనుటకు వీలు కల్పించవలెను. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఏప్రిల్ నెల నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా ఎంతోమంది పేదలకు అందేలా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. బెల్లంపల్లి అన్ని వార్డులలో మంచినీరు వారానికి ఒక రోజు కూడా ఇవ్వడం లేదు ఈ వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కావున రెండు రోజులకు ఒకసారి మంచినీటి సరఫరా చేయాలి. బెల్లంపల్లి పట్టణంలోని అన్ని వార్డులలో చెత్త పేరుకు పోతున్నది దుర్గంధంలో పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కోర్టు ముందున్న డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్త ను తొలగించి అక్కడ నుండి డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి పట్టణమునకు దూరంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడానికి శాశ్వత పరిష్కారం చేయాలని స్థానిక ఎమ్మెల్యే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి కోరడమైనది. ఈ కార్యక్రమంలో కొంకుల రాజేష్ పట్టణ సహాయ కార్యదర్శి రత్నం రాజ్యం బొంకూర్ రామచందర్ గూడెం మహేందర్ రెడ్డి పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ






**రంజాన్ తోఫా ఇఫ్తార్ విందు**
**ప్రారంభించిన ఘనత కేసీఆర్ దే**
**ఇఫ్తార్ విందులో పాల్గొనడం**
**సంతోషంగా ఉంది**
**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఇచ్చోడ రూరల్ మార్చి 29, (ప్రజా జ్యోతి)** మతసామరస్యానికి ప్రతీక రం జాన్ పండుగ అని, తెలంగాణ రాష్ట్రంలో రంజాన్ తోఫా, ఇఫ్తా ర్ విందు లను ప్రారంభించిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంద ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ అన్నారు. శనివారం ఇచ్చొడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభు త్వం తరపున ఈ ద్గాలో ఏర్పా టు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్ద లు, యువకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి సన్మానిం చారు. అనంతరం ముస్లిం సాం ప్రదాయం ప్రకారం టోపి, రు మాల్ కప్పారు. ఇఫ్తార్ కి దు వా చేసి ముస్లిం సోదరులకు ఖజుర్ తినిపిస్తూ రోజా విర మింపజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కి ఖజుర్,ఫ్రూట్స్ తినిపించారు. అనంతరం ఎ మ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లా డుతూ గత ముఖ్యమంత్రి కేసీ ఆర్ ముస్లింలను గౌరవించి రం జాన్ కా తోఫా, ఇఫ్తార్ విందు ప్రభుత్వం నుంచి ప్రారంభించా రని అన్నారు. మత సామర స్యానికి ప్రతీక రంజాన్ పండు గ అని ముస్లిం సోదరులు కఠో రమైన రోజాలు చేపడుతూ భ క్తిని చాటడం గొప్ప విషయమ న్నారు. ఇఫ్తార్ విందులో పా ల్గొనడం ఆనందంగా ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

# సాధారణ వ్యక్తిలా హెూటల్‌లో గడిపిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్





**టీ చేసేవాడి కోరిక సెల్ఫీ దిగి తీర్చిన ఎమ్మెల్యే**
**వాహ్ హమారా ఎమ్మెల్యే సాదా సీదా - స్థానిక ప్రజలు**

**ఇచ్చోడ రూరల్ మార్చి 29, (ప్రజా జ్యోతి)** ఇచ్చొడ మండల కేంద్రంలో ఇఫ్తార్ విందుకు హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ తిరుగు ప్రయాణంలో ఇచ్చొడ పట్టణంలో గల ముస్కాన్ హెూ టల్ కు ఆకస్మికంగా చేరుకొని అక్కడ కాసేపు కూర్చొని స్థాని కులతో టీ తాగుతూ ముచ్చ టించారు. ఈ సందర్భంగా హెూటల్ లో టి చేసే వ్యక్తి తన కు సెల్ఫీ కావాలని కోరగా స్వ యంగా తానే టీ చేసే వ్యక్తితో సెల్ఫీ దిగి అందరిని ఆకట్టుకు న్నారు.ఒక్కసారిగా హెూటల్ కి వచ్చి అందరిలో కలిసి టీ తా గుతూ అందరితో ఫోటోలు దిగి న ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ని చూసిన స్థానికులు హమారా ఎమ్మెల్యే సాదా సీదా అంటూ నినాదాలు చేశారు.పలువురు చెప్పిన సమస్యలపై తక్షణమే సంబంధిత అధికారులతో చర వాణిలో మాట్లాడారు.

# నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసిన టిఎల్‌జి కంపెనీపై కేసు నమోదు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల లో ఉన్న టీ ఎల్ జి కం పెనీ పై పోలీసులు కేసు నమో దు చేశారు. కొందరు నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేసినందుకు ఈ కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు పే ర్కొన్నాయి. ఆదిలాబాద్ జిల్లా మావలలో టి ఎల్ జీ (ట్రులీడ్ జనరేషన్) కంపెనీ అనే సేల్స్ మార్కెటింగ్ కంపెనీ తన యొ క్క ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పా టు చేసుకొని కొంతమంది యు వతీ, యువకులకు సేల్స్ మా ర్కెటింగ్ లో ట్రైనింగ్ ఇస్తుంది. ఈ మేరకు ట్రైనింగ్ కు చేరిన యువతను మంది యువతీ యువకులకు ట్రైనింగ్ కు జా యిన్ చేస్తేనే మీకు మార్కెటిం గ్ కొరకు వస్తువులు ఇస్తాము లేకపోతే ఇంకా ఫీజు కట్టవలసి ఉంటుంది అని మార్కెటింగ్ ట్రైనింగ్ పేరుతో మోసం చే స్తుంటే దానిపై పాటిల్ గంగోత్రి అనే యువతీ మావల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పి ఎల్ జి కంపెనీపై కేసు నమోదు చేశారు. ఎవరైనా మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో డబ్బులు వసూలు చేయడం గాని లేదా ఒకరు చేరితే వాళ్ల ద్వారా ఇం కొంతమందిని చేర్పించమని డిమాండ్ చేస్తూ మోసం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఉద్యోగాలు ఇస్తామ ని డబ్బులు తీసుకొని మోసం చేసిన టి ఎల్ జి కంపెనీపై కేసు నమోదు చేసిన ట్లు పోలీసులు తెలిపారు.


### డబ్బులు డిమాండ్ చేసిన వారిపై కేసు నమోదు

టి ఎల్ జి ట్రైనింగ్ సెంటర్ వద్దకు కొంతమంది వ్యక్తులు విద్యార్థి సంఘాల పేరుతో వ చ్చి గత మూడు నెలలుగా డ బ్బులు ఇవ్వమని డిమాండ్ చేస్తూ వారిని ఇబ్బందులకు గు రి చేస్తున్నారని, తమ కంపెనీకి అన్ని అను మతులు ఉన్నా యని చెప్పినా వారు వినకుం డా డబ్బులు ఇవ్వని పక్షంలో ఇక్కడ ధర్నా చేసి గొడవ చేస్తా మని బెదిరిస్తుండ డంతో ఆ టి ఎల్ జీ కంపెనీ వారు మావ ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చే శారు. ఈ మేరకు డబ్బులు ఇ వ్వమని బెదిరించిన అక్షయ్, నిఖిల్, కార్తీక్ ఇంకొంత మంది వ్యక్తుల పై కేసు నమోదు చేశా రు. ఎవరైనా విద్యార్థి సంఘా లు లేదా ఇతర సంఘాల పేరు తో డబ్బులు వసూలు చేసినా, లేదా వసూలు చేసేందుకు ఎ వరినైనా బెదిరించినా అట్టి వ్య క్తులపై చట్టరీత్యా కఠిన చర్య లు తీసుకోబడుతాయని పోలీ సులు తెలిపారు. కేసులు న మోదు చేసి వారిని అరేస్ట్ చేసి జైలుకు పంపించనున్నట్లు పో లీసులు తెలిపారు.

# జిల్లా ప్రజలందరికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29,( ప్రజా జ్యోతి)** ఉగాది లేదా యుగాది అనేది హిందూ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సర దినం. ఈ పండుగను దక్షిణ భారతదేశం లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవాలో ఎక్కువ గా జరుపుకుంటారు. ఉగాదిఅంటే సంవత్సరారంభం అని అర్థం. ఈ పండుగ చాంద్రమాన క్యా లెండర్ ప్రకారం కొత్త శకానికి నాంది పలుకుతుంది. ఈ రోజే బ్రహ్మ దేవుడు ప్రపంచాన్ని సృ ష్టించాడని నమ్ముతారు. ఈ ఏడాది మార్చి 30 వ తేదీన ఉ గాది పండుగను జరుపుకుం టామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రజలకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరికి ఈ నూతన సంవ త్సరం బాగా కలిసి రావాలని కోరుకుంటూ తీపి, చేదు కల గ లిపినదే జీవితం. కష్టం, సుఖం ఉంటేనే నిజమైన జీవితం. ఆ జీవితంలో ఆనందోత్సావాలని పూయించేందుకు వచ్చిందే ఉ గాది. తీపి, పులుపు, చేదు, వ గరు, ఉప్పు కారంతో తయారు చేసిన ఉగాది పచ్చడిలాగే మ నిషి జీవితంలో ఎదురయ్యే క ష్టాలు, సుఖాలు, ఆనందాలు, బాధలన్నింటికీ ఉగాది పచ్చడి ప్రతీక అని అన్నారు. ప్రజలం దరూ సుఖ, సంతోషాలు, ఆ యురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.



# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇఫ్తార్ విందు వేడుకలు

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29, (ప్రజా జ్యోతి)** రంజాన్ పండగ ప్రతి ఒక్కరూ ఆనందోత్సహాలతో జరుపు కో వాలని, ముస్లిం మైనార్టీలకు వారి కుటుంబ సభ్యులకు మా జీ మంత్రి జోగు రామన్న శుభా కాంక్షలు తెలియజేశారు. శని వారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో జిల్లా పార్టీ కార్యాల యంలో ఇఫ్తార్ విందు వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మం త్రి, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న పాల్గొని ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించా రు. అనంతరం వారికి కాజుర్ తినిపించి ఉపవాస దీక్షలను విరమించారు. అలాగే వివిధ రంగాలలో పలు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్న వారి తోపాటు ముస్లిం మత పెద్దల ను మాజీ మంత్రి జోగు రామ న్న శాలువాతో ఘనంగా సత్క రించారు. అనంతరం ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ సెల్ఫీ దిగుతూ సందడి చేశారు. అ నంతరం జోగు రామన్న మా ట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభు త్వంలో కెసిఆర్ ఆలోచన వి ధానం అన్ని కుల, మతాల, బీద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికి రంజాన్ తోఫా తో పాటు దసరా పండగ, బ తుకమ్మ చీరలను సైతం అం దించిన ఘనత కేసీఆర్ దే




అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే సెక్యులర్ పార్టీగా ప్ర జలకు సేవలు అందిస్తుంది అ న్నారు. మైనార్టీలలో ఉన్నత వి ద్యకు బాటలు వేయడమే కా కుండా, మైనార్టీ సంక్షేమానికి 17 కోట్ల రూపాయలను వెచ్చిం చి మస్జిత్ లతోపాటు కబ్రస్థాన్ లను. మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిం దని అన్నారు. కెసిఆర్ ప్రత్యేక చొరవతో మైనార్టీ కుటుంబా లు ప్రతి ఒక్కరూ రంజాన్ పం డుగను జరుపుకునేలా రంజా న్ తోఫా ను సైతం అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సాజి దుద్దీన్, మైనార్టీ అధ్యక్షులు స లీం పాషా, పట్టణ అధ్యక్షులు అజయ్, ఆశ్రాఫ్, నజీర్ హైమ ద్, ఇజ్జగిరి నారాయణ, మనో హర్, అత్త ఉల్లా, తన్వీర్, ఏజాజ్, సలీం, జోహర్, పేరో జ్, ఐయూబ్, అలం, అహబ్, అబుజర్, షాదుల్ల, కలిమ్, ఇ స్రాల్, సాజిత్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

**ఇచ్చోడ రూరల్ మార్చి 29, (ప్రజా జ్యోతి)** ఓ గిరిజనుడు మద్యం మత్తు లో పురుగుల మందు తాగి ఆ త్మహత్య చేసుకున్న సంఘ ట న ఒకటి ఇచ్చోడ మండ లం లో చోటు చేసుకుంది. శని వా రం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో ఇచ్చోడ మండల పరిధిలోని చిన్న సల్యదా గ్రా మానికి చెందిన కాత్లె లక్ష్మణ్ 40 గత కొన్ని రోజులు నుండి మధ్యశీ త్రాగి ఎటువంటి పని చేయకుండా, ఇంటివద్దే ఉం టున్నాడు ,అయితే శనివారం ఉదయం 4 గంటలకు గుర్తు తె లియని పురుగుల మందు తా గి వచ్చి ఇశీటి వద్ద వాంతులు చేసుకుంటూ ఉండగా భార్య కాత్లె లక్ష్మి చూసి ఏమి జరిగిం ది అని అడుగగా, మృతుడు పురుగుల మందు తాగి నాను అని తెలుపగా, లక్ష్మణ్ ను వెంటనే చికిత్స కొరకు 108 అంబులెన్స్ లో రిమ్స్ ఆసుప త్రి కి ఉదయం 6:30 కు తర లించగా చికిత్స పొందుతూ లక్ష్మణ్ మృతి చెందాడు, మృ తుని కి ఒక కుమారుడు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు జిల్లాలో చోటు లేదు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ప్రభుత్వ రాయితీ బియ్యం అక్ర మ రవాణాపై ఉక్కుపాదం**

**వారం రోజుల వ్యవధిలో 600 క్వింటాళ్ల రాయితీ బియ్యం స్వాధీనం**

**ఇచ్చోడ లో 290 క్వింటళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యం స్వాధీనం, ముగ్గురిపై కేసు నమోదు**

**చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి, కేసులు నమోదు**



**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29, (ప్రజా జ్యోతి)** అసాంఘిక కార్యకలాపాలకు జిల్లాలో ఏమాత్రం చోటు లేదని ప్రభుత్వ రాయితీబియ్యం అక్ర మ రవాణాపై ఉక్కు పాదం మోపుతున్నామని వారం రోజు ల వ్యవధిలోనే 600 క్వింటాళ్ల రాయితీ బియ్యం స్వాధీనం చే సుకోవడం జరిగిందని ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ పేర్కొన్నారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రం లో 290 క్వింటళ్ల ప్రభుత్వ రాయి తీ బియ్యాన్ని స్వాధీనం చేసు కోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలి పారు. జిల్లాలో వారం రోజుల పరిధిలో 600 క్వింటళ్ల రాయి తీ బియ్యాన్ని చేసుకోగా అం దులో 580 క్వింటల్లా ప్రభుత్వ రాయితీ బియ్యం ఇచ్చోడ కేం ద్రం నందు స్వాధీనం చేసుకో వడం జరిగిందని, నిందితులపై తగు సెక్షన్ల కింద కేసులు నమో దు చేయడం జరిగిందని తెలి పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లాలో ఆసాంఘిక కార్యకలా పాలకు తావు లేదని, నిర్వహిం చిన వారిపై కఠిన చర్యలు త ప్పవని హెచ్చరించారు. శనివా రం ఇచ్చోడ ఎస్సై తిరుపతికి వచ్చిన విశ్వసనీయ సమాచా రం మేరకు ఇచ్చోడ మండల కేంద్రం లో బోధన్ నుండి ఆది లాబాద్ వస్తున్న లారీని (టి ఎ స్ ౫1 యుసి 7019) తనిఖీ చేయగా అందులో 290 క్విం టాళ్ల ప్రభుత్వ రాయితీ బి య్యం లభించాయని తెలిపా రు. డ్రైవర్ సిడాం మోతిరామ్ ం/శీ రాందాస్ జైనథ్ మండలం సంబంధించిన వ్యక్తి పై క్రైమ్ నెంబర్ 85/2025 తో బ/ంవఫ 318(4) 112 బిఎన్ఎస్ మరి యు ంవఫ 7 శీట జుజ ఖ్మ్, ంవఫ 17(ఎ) శీట టిఎస్ పిడిఎస్ కం ట్రోల్ ఆర్డర్ 2016 ప్రకారం కేసు న మోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో సోమ వారం స్వాధీనం చేసుకున్న 290 క్వింటాళ్ల రాయితీ బి య్యం కేసులో కీలకంగా ఉన్న ఇద్దరు వ్యక్తుల వివరాలు వి. వెంకటరాజు ం/శీ సీతారామ రాజు, సీతారామరాజు రైస్ మి ల్ ఓనర్, ఆదర్శ నగర్ ఆదిలా బాద్. ప్రభుత్వ రాయితీ బి య్యాన్ని కొనుగోలు చేసే వ్యక్తి. కైపు ప్రభాకర్ రెడ్డి ం/శీ అంజి రెడ్డి, బోధన్. ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని సరఫరా చేసే వ్యక్తి. ముగ్గురిపై ఇచ్చోడ పోలీస్ స్టే షన్ లో కేసు నమోదు చేయ డం జరిగిందని తెలిపారు. అదే విధంగా శనివారం స్వాధీనం చేసుకున్న 290 క్వింటాళ్ల రా యితీ బియ్యం తరలిస్తున్న వా హన డ్రైవర్ వివరాలు మహ మ్మద్ యూసఫ్ అహ్మద్ ం/శీ ఖాలిక్, కైలాస్ నగర్ ఆదిలా బాద్.అక్రమ రవాణా, ఆసాం ఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వీటిని అరికట్ట డం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని పట్టుకోవడంలో కీలక పాత్ర పో షించిన ఇచ్చోడ పోలీసు సి బ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకం గా అభినందించారు.

# పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు



**బోథ్, మార్చి 29 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలోని నాగభూషణం విజ్ఞాన్ పాఠశాలలో శనివారం తెలుగు సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రిన్సిపల్స్ కిషోర్ కుమార్ శైలజా రెడ్డిలు మాట్లాడుతూ ఉగాది అంటే షడ్రుచుల సమ్మేళనమని పేర్కొన్నారు. జీవితం అంటేనే తీపి చేదు పులుపుల కలయిక అని చెప్పారు. అలాగే జీవితమంటే కష్టాలు సుఖాలు ఉంటాయని వాటిని సమాన రీతిలో ఎదుర్కొంటు ముందుకు సాగాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుతూ ముందుకు సాగుతూ జీవిత లక్ష్యాలను చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ విశ్వవసు నామ సంవత్సరం




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మార్చ్29 ( ప్రజాజ్యోతి ).
ఇందూర్తి ఆచార్య కళ్యాణ్.
జ్యోతిష్యులు ,పురోహితులు ,అధ్యాపకులు.
శ్రీ మద్ధర్మపురి లక్ష్మీ నృసింహ వాస్తు ,జ్యోతీష్యాలయం.
ప్రియదర్శిని నగర్ ,నిర్మల్.

## ద్వాదశ రాశుల వారి రాశీ ఫలాలు

### మేష రాశి

**ఆదాయం - 2.** **వ్యయం - 14.**

**రాజపూజ్యం - 05.** **అవమానం - 07.**

ఈ రాశి వారికి గురుడు మే15 నుండి 3వ స్థానమ్మైన మిథునరాశి యందు మరియూ శని సంవత్సరమంతా వ్యయ స్థానమందు లోహమూర్తులు గానూ ధనవాశ కలుగచేయుట, రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సం□రమంతా తామ్రమూర్తులుగానూ సామాన్య ఫలితములిచ్చువారుగాన పంచరించును. వీరు చురుక్కైన స్వభావం కలిగి సమాజం మరియు ప్రభుత్వం నుండి ప్రయోజనం పొందుట, సంపద వృద్ధి. శీతల పానీయ వ్యాపారులకు అధిక లాభాలు కల్గుతాయి. ఆత్మవిశ్వాసం, ఉత్సాహం, ఉద్యోగస్తులకు పదోన్నతి, వ్యాపారస్తులకు గణవీయ–మ్మైన పెరుగుదల. విద్యార్థులు పురోగతి, కుటుంబ జీవితం ఆనందకరం.

శని సంవత్సరారంభంలో పూర్వాభాద్రలో సంచారం వలన వీరికి ఆశాజనక మ్మైన అవకాశాలు, ఆర్థిక లాభాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవకాశాలు. వృత్తి, వ్యక్తిగత రంగాల్లో పురోభివృద్ధి. స్థిరాస్తులను వృద్ధిచేయడం లేదా వాహనాలను కొమగోలు చేయడం వంటివి చేస్తారు. ప్రతి విషయాన్ని కష్టపడి శ్రమించి విజాయితీతో సాధిస్తారు. శని వ్యయస్థానము నందు సంచారము వలన ఇప్పటివరకు తీసుకున్న విర్ణయాలు ప్రభావితమవుతాయి. చీకటి మార్గాలద్వారా ధనం సంపాదించా లనే వారికి ప్రతికూల పరిస్థితులు, శత్రువృద్ధి మరియు ఆందోళనలు.

వీరికి వత్సరారంభం నుండి ఏలినాటి శని ప్రారంభం. క్రమశిక్షణ లోపం వలన ధనవిషయాలలో ప్రతికూల పరిస్థితులు, ఖర్చులపై నియంత్రణ అవసరం. ఆరోగ్య సమస్యలు, వేత్ర సంబంధ రుగ్మతలు. విదేశీ వివాప అవకాశం. విదేశీ మార్గాల ద్వారా డబ్బు పొందే అవకాశాలు, 7, 11 నెలల మధ్య అనారోగ్యం. ఆంజవేయ ఆరాధన చేయుటచే సమస్యల నుండి ఉపశమనం.

వీరికి మిథున రాశిలో గురుసంచారం వలన సోమరితనం పెరిగి ప్రతీ పనిని వాయిదా వేయుట, పనిచేసేచోట అధికారుల ఆగ్రహానికి గురియగుట, అయితే ధార్మిక విషయాలలో చురుకుగా పాల్గొనట, స్నేహితులు, తోబుట్టువుల సహకారం. మీకు సంతోషాన్ని కలిగించే విషయాలు చాలా ఉంటాయి. వ్యాపారంలో పురోగతి. వైవాహిక జీవితం సుఖమయం. పరస్పర సంబంధాలు పెంచుకోవడం వలన సమస్యలు తొలగి, వ్యాపారం విస్తరణ, ఆదాయంలో వృద్ధి, సామాజికంగా పలుకుబడి. పురోగతి సాధిస్తారు. సంతానం వృద్ధి, భార్యాభర్తల మధ్య అన్యోన్యత, శాంతి సౌఖ్యాలు విస్తరిస్తాయి. సమాజంలో వ్యక్తిగత గౌరవం పెరుగుతుంది. తండ్రితో సత్సంబంధాలు నెలకొంటాయి. శుభకార్యాలు పూర్తవుతాయి. 12వ నెలలో గురువు తిరోగమనంలో మిథువరాశిలో ప్రవేశించునపుడు తోబుట్టువులతోమా పనిచేసే చోట సహోద్యోగుల పట్ల దురుసు ప్రవర్తన వలన సంబంధాలలో విభేదాలు వచ్చే అవకాశం. రాహువు సంచారం వలన శుభ సూచనలు, ఆకస్మిక ధనలాభములు. దీర్ఘకాల సమస్యలు తీరుట, ప్రణాళికలు సజావుగా ముందుకు సాగుట, ఆర్థిక పరిస్థితిమెరుగుపడుట, స్నేహితుల మన్ననలు, కొత్త వ్యక్తులను కలియుట, కుటుంబ జీవితం కంటే మీ సామాజిక జీవితానికి ఎక్కువ శ్రద్ధ ఇస్తారు. అన్నిరకాల వ్యాపారస్తులు సానుకూల ఫలితాలను పొందుట, వ్యవసాయ మరియు వ్యాపార రంగంవారికి విజయాలు, ఉద్యోగస్తులు పదోన్నతి లేదా వేతన పెంపు. 5వ స్థానంలో కేతు సంచారం వలన సంతానం ఆరోగ్యం విషయంలో యిబ్బందులు, చదువులో వెనక బడుట, చెడు సావాసాలకు లోనయ్యే పరిస్థితి. వీరి అదృష్ట సంఖ్య 9. గురువార నియమములు, దత్తాత్రేయ గురు సంబంధ ధ్యానములు చేయుటవల్ల మేలు కల్గును.ఈ రాశివారు ప్రధానంగా శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ,ఆంజనేయ స్తుతి నిత్యం పారాయణం చేస్తే కొంత మేలు కలుగుతుంది.

### వృషభ రాశి

**ఆదాయం - 11.**

**వ్యయం - 05.**

**రాజపూజ్యం - 01.**

**అవమానం - 03.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి ద్వితీయ స్థానమ్మైన మిథునరాశి యందు తామ్రమూర్తి సామాన్యఫలితములను, శని సంవత్సరమంతా ఏకాదశ స్థానమందు సువర్ణమూర్తిగానూ సర్వసౌఖ్యములు కలుగజేయునట్లు గానూ, రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సంవత్సరమంతా దశమ, చతుర్ధ స్థానములందు రజితమూర్తులు గనూ సౌభాగ్యకరమగు ఫలితములిచ్చువారుగనూ సంచరించును. వృషభరాశి వారికి అష్టమ మరియు ఏకాదశ స్థానాధిపతి గురుడు కుటుంబ స్థానమ్మైన మిథునంలో సంచారం చేత న్యాయపరమ్మైన అంశాలలో విజయం పొందడం, అప్పులు తీరడం, వ్యాధినిర్మూలన అయి స్వస్థత చేకూరడం, వాస్తవాలను ప్రతిబింబించేటట్లు ఇతరులను ప్రభావితం చేస్తారు. వీరి సలహా సంప్రదింపులు అందరికీ అవసరమయ్యే విధంగా అందరి గౌరవ మన్ననలను పొందుతారు. ఆనందంకరంగా మరియు సంతృప్తికరంగా జీవనం సాగుతుంది. చేతిలో ధనమ–నకు లోటు ఉండదు. కానీ సంపదను పెంచడం అంత సులభం కాదు. కొన్ని సమస్య లుంటాయి. అయితే, మీరు సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని పొదుపు చేస్తారు. పూర్వపు ఆస్తుల విలువలు పెరుగుతాయి. ఈ సమయం కుటుంబ సభ్యులను కలుపుకుని కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తే, వృద్ధి కనబడుతుంది. ఉద్యోగాలు చేసే వారికి కూడా గౌరవం ఉన్నతి, ప్రయోజనాలు కలుగుతాయి. మీరు ధార్మిక కార్యక్రమాల్లో కూడా అంతో ఇంతో సహాయపడతారు. కుటుంబంలో సభ్యులందరి తోనూ సత్ సంబంధాలు కలిగి ఉంటారు. వారి నుండి అన్ని రకాలుగా ధన ప్రయోజనం కూడా పొందుతారు. ప్రత్యర్థుల నుంచి ఇబ్బందులు తప్పవు. అక్టోబర్ నెలలో, తీర్ధయాత్రలకు దూర ప్రయాణాల అవకాశం కలదు. మీరు చేసే ప్రతి పమలకు కుటుంబ సభ్యుల మద్దతు ఉంటుంది. కానీ డిసెంబర్ నెలలో, కుటుంబంలో కొంత అసమతుల్యత ఉంటుంది.

ఈరాశి వారికి శని భాగ్య, రాజ్యాధిపతి ప్రస్తుతం ఏకాదశ స్థానమందు పంచారం అనుకూలం. వృత్తులలో విజయాలు మరియు ఆర్థిక వృద్ధి కలగడం, వాణిజ్యపరమ్మైన సంఘాల్లో ఆధిపత్యం రావడం, వృత్తి వ్యాపారాల్లో మీకంటే పెద్దవారిని గౌరవించుకుంటూ దూర ప్రయాణాలు చేస్తూ అందరి మీద పట్టుగా వ్యాపారాలు చేస్తారు. మీ సమస్యలు తొలగి విజయపథం వ్మైపు పయనించేటట్టు చేస్తుంది. జూలై నవంబర్ల మధ్యకాలంలో శని తిరోగమనంలో ఉన్నప్పుడూ సంతానం గురించి కొన్ని ఆందోళనలు ఇబ్బందులు కలుగుతాయి. కానీ ఆతదుపరి కాలంలో ఈ విషయంలో ఉపశమనం ఉంటుంది. పదోన్నతి కల్గుతుంది. వృత్తి వ్యాపారాలు అనుకూలం. మీరు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతారు. గతంలో నిలచిన పమలు త్వరితంగా పూర్తవుతాయి. దీర్ఘకాలిక లక్ష్యాలను సాధిస్తారు. పామాజికజీవితం అనుకూలమవుతుంది. స్నేహితులకు విలువనిచ్చి వారికి చేదోడుగా ఉంటారు. ఆకస్మిక ఆదాయం కలిసి వస్తుంది. గణపతి ఆరాధన, అశ్వత్థ వృక్ష ప్రదక్షిణలు చేస్తే మానసిక ప్రశాంతత కలుగుతుంది. దశమ స్థానంలో రాహువు సంచారం వలన మంచి ఫలితాలను ఇస్తాడని భావించినప్పటికీ, ఒక ఉద్యోగం వదలి వేరే ఉద్యోగం చూచుకోవడం, అయితే ఆత్మవిశ్వాసంగా ఉంటారు. ఎటువంటి పని న్మైనా శ్రద్ధగా చిటికెలో చేపేస్తారు. మీ తల్లిదండ్రులకు ఆరోగ్య సమస్యలు ఉంటాయి. చతుర్ధ స్థానమందు కేతు సంచారం నిర్లిప్తతకు కారణం అవుతుంది. ఈ రాశివారు ప్రధానంగా సుందరకాండ పారాయణం ,లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం పారాయణం చేసుకుంటే కొంత అనుకూలంగా ఉంటుంది.

### మిథున రాశి

**ఆదాయం -14.** **వ్యయం - 02.**

**రాజపూజ్యం - 04.** **అవమానం - 03.**

ఈరాశి వారికి గురుడు మే15 ముండి జన్మ రాశి యందు సువర్ణమూర్తి గామా, శని సంవత్సరమంతా దశమ స్థానమందు తామ్రమూర్తిగా సామాన్య ఫలితములిచ్చువట్లునూ, రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సంవత్సరమంతా భాగ్య, తృతీయ స్థానములందు లోహమూర్తులుగన సామాన్య ఫలితములిచ్చు వారుగమా సంచరించును. ఈ రాశివారికి జన్మ గురుని పంచారంచేత ఆత్మ విశ్వాసం, ఉత్సాహం పెరుగుతుంది. క్రొత్త విషయాలను తెలుసుకొనుటకు ఉత్సుకత చూపేస్తారు. విద్యార్థులు కొత్త విషయాలలో పట్టు సాధిస్తారు. అన్నీ రకాల వృత్తుల వారు ఆదాయాన్ని పెంచడానికి ప్రత్యేక పథకాలను అనుసరిస్తారు. ఉద్యోగస్తులకు పదోన్నతి లభించే అవకాశం ఉంది. విరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. పుత్ర సంతానం, జీవిత భాగస్వామి మరియు తండ్రి, పూర్వీకుల ఆస్తి మొదల్మైన విషయాలు అనుకూలము ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది. జన్మ గురువి పంచార ప్రవేశకాలంలో కొంతమేరకు అయోమయ మానసిక స్థితి వెలకొవి ఉంటుంది. మీ స్వభావంలో సహనం మరింత స్థిరత్వాన్ని పెంచుతుంది. ఆర్థిక పరిస్థితి బలంగా ఉంటుంది. ఆదాయమార్గాలు పెరిగే అవకాశం ఉంది, ఉద్యోగస్తులకు వృత్తి ఉద్యోగాల్లో గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో విపరీతమ్మైన లాభాలు వచ్చే అవకాశం ఉంది. విద్యార్థులు విద్యలో విజయం సాధిస్తారు. రాజకీయాలతో సంబంధం ఉన్న వ్యక్తుల సామాజిక ప్రతిష్ఠ పెరుగుతుంది.

జన్మరాశిలో గురుడు పంచరించడం వల్ల ముఖ వర్చస్సు పెరిగి, ప్రత్యేకం ఆకర్షణ ఉంటుంది. విద్యార్థులు చదువులో విజయం సాధిస్తారు. వీరి వ్మైవాహిక జీవితం ఆనందమయంగా ఉంటుంది. వ్యాపారంలో మంచి పురోగతికి అవకాశం ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. అక్టోబర్ మాసంలో ధన సంబంధ సమస్యలను అధిగమిస్తారు. డిసెంబర్ మాసంలో స్వల్పఆరోగ్య సమస్యలకు గురి అవుతారు. మరియు వ్యాపారంలో కొద్దిపాటి ఒడిదుడుకులు కల్గుతాయి. మిథునరాశి వారికి, శని భాగ్య, రాజ్యాధిపతి మార్చి వెలాఖరులో మీవరాశిలోనికి అనగా దశమ స్థానంలో శని పంచారం వలన మీ కోరికలు వెరవేరతాయి. పమలన్నీ విజయవంతమవుతాయి. దశమ స్థాన పంచార గతుడ్మైన శని కృషి, పట్టుదల, మరియు సాధన మొదలగు అంశాలను ప్రభావితం చేస్తుంది. అధికారాన్నిస్తుంది. ఖర్చులు తగ్గుతాయి. ఉద్యోగస్తులు ప్మై అధికారులకు అండగా ఉండి కట్టుబడి యుంటారు. మీ తల్లిదండ్రులు ఆవారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. మీరు మీ జీవిత భాగస్వామితో మంచి సంబంధాన్ని కొనసాగించడంప్మై దృష్టి పెట్టాలి. సంతానం ఉన్నతవిద్య లాభిస్తాయి. వారసత్వంగా సంక్రమించవలసిన ఆస్తి మీకు దక్కుతుంది. మాటలు అదుపులో ఉంచుకోవడం మంచిది. వివాదాలకు దూరంగాఉండటం మంచిది. సంతానానికి వివాహాది శు భయోగములు. కుటుంబంతో ఆనందంగా గడపగల్గడం తండ్రి తరపువారితో సంబంధ బాంధవ్యాలను పెంచుకోవడం, తీర్ధయాత్రలకు వెళ్ళడం, వ్యాపారస్తులకు భాగస్వామ్య వ్యాపారాలు కలసి రావడం వంటివి జరుగుతాయి. ఉమ్మడి వ్యాపారాలు కలసివస్తాయి. తృతీయ స్థానంలో కేతువు సంచారం అనుకూలంగా ఉంటుంది. ధ్మైర్యం మరియు పరాక్రమం పెరుగుతుంది. మీరు ప్రతి పనిని పూర్తి నిజాయితీ మరియు కష్టపడి చేస్తారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని అనుభవిస్తారు. గురు ధ్యాన శ్లోకాలను నిత్యం పఠిస్తూ, గురువారం ఒక కేజీపావు శెనగలు దానం చేస్తే కొంత ఉపశమనం కల్గుతుంది.

ఈ రాశి వారు ఈ సంవత్సరం సుదర్శన నారసింహ భగవానుని ఆరాధన ,శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేసుకోవాలి.

### కర్కాటక రాశి

**ఆదాయం - 05.** **వ్యయం - 02.**

**రాజపూజ్యం - 07.** **అవమానం - 03.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి వ్యయస్థానమైన మిథునరాశి యందు రజితమూర్తిగానూ, శని సంవత్సరమంతా భాగ్యస్థానమందు రజితమూర్తులుగా సౌభాగ్యకరమగు ఫలితములిచ్చునట్లుగాన, రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సం□రమంతా అష్టమ, ద్వితీయస్థానములందు తామ్రమూర్తులుగనూ సామాన్య సౌఖ్యములను ఇచ్చువారుగనూ సంచరించును. వీరికి అన్నిరంగాలలోనూ విజయం, ఆదాయం, కొత్త ఉద్యోగం. ఆన్లైన్ వ్యాపారానికి మేలు. విద్యార్థులు సవాళ్లను అధిగమిస్తారు. అందరి మన్ననలు, ప్రేమ సంబంధాలు దృఢపడి బలపడతాయి. ఈరాశి వారికి షష్ట భాగ్యాధిపతి అయిన గురుడు వ్యయ స్థానంలో సంచారం వలన గృహమున శుభాలు, శుభవిషయాలకై ధనం వెచ్చించడం జరుతుంది. ఆరోగ్యంపై శ్రద్ధ తప్పదు. దైవారాధన, తీర్థయాత్రలకు ధనాన్ని వెచ్చించడం జరుగుతుంది. ఈ సం□రం మానసిక సంతృప్తి, సమాజంలో గౌరవం. ఈ సమయంలో మీరు మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. ఉదర వ్యాధులు రావడానికి అవకాశం ఉంది. కుటుంబపరమైన ఖర్చులు పెరుగుతాయి. కుటుంబంలో సామరస్యవాతావరణం పెరుగుతుంది మరియు ఆనందమయమైన జీవనం అనుభవిస్తారు. ఉదరసంబంధ రుగ్మతలకు అవకాశం వలన వైద్యపరమైన కొన్ని ఖర్చులు పెరుగుతాయి. గృహ విషయాలలో సంతోషం. మీ అత్తమామల మండి శుభవార్తలు. అక్టోబర్లో, బృహస్పతి కర్కాటక రాశిలోకి ప్రవేశించినప్పుడు మీకు విద్య, ధనం, సంతానం, వైవాహిక జీవితం, వ్యాపారం, అదృష్టం, ముఖ వర్చస్సు, దైవ బ్రాహ్మణ భక్తి దానధర్మాలు సౌఖ్యం వంటి మరిన్ని సత్ఫలితాలు. డిసెంబర్లో చలికి తట్టుకోలేక పోవడం వలన గొంతునొప్పి, స్వల్ప ఆరోగ్య సమస్యలు, ఖర్చులు కలుగుతాయి. భాగ్యస్థానంలో శని సంచారం ఆశావాహంగా ఉన్నవారికి వారి పమలలో సత్ఫలితాలు. భాగ్యస్థాన సంచారం వలవ గత 3 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఒత్తిడి, అలసత్వం, అడ్డంకులు, వ్యవహార

# శ్రీ విశ్వవసు నామ సంవత్సరం



ప్రతిబంధకాలు క్రమంగా తొలగి, ఉపశమనం. వ్యాపార విషయాలు కలసివస్తాయి. మీ జీవిత భాగస్వామితో సంబంధం సాధారణ స్థితి, దూర ప్రయాణాలు, ఆకస్మిక ధనలాభం, చేతికి డబ్బు అందుట, ఫైనాన్సు రంగం, వడ్డీ వా వ్యాపారులకు బాకీలు వసూలు అయి, ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి. జూలై నుంచి నవంబర్ల మధ్య స్వల్ప ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. ఆ తర్వాత సమయం అనుకూలంగా ఉంటుంది. రాజకీయనాయకులకు జయం కల్గుతుంది. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు ద్వారా ఆకస్మిక ధవలాభం పొందుతారు. ఈ రాశి జాతకులకు రాహు సంచారం మిశ్రమ ఫలితాలనిస్తుంది. అష్టమ రాహువు ఆరోగ్య సమస్యలవిస్తాడు. రాహువు అష్టమ రాశిలో సంచారం వలనఊహించని ధన లాభాలు అకస్మాత్తుగా కొంత వారసత్వ ఆస్తిని పొందెదరు. ఎవరో దాచిపెట్టుకున్న ధనం మీఘణమవుతుంది. మీపై మతపరమైన దాడి జరిగే అవకాశం ఉంటుంది కావున శ్రద్ధ వహించాలి. ద్వితీయ స్థానంలో కేతుసంచారం వలన ఒడిదుడుకులు, నోటిలో అల్సర్లు, బొబ్బలు, పంటినొప్పి వంటి సమస్యలు రావడానికి అవకాశముంది. గురువారం సెనగలు కేజింపావు దావం, నిత్యం విష్ణు ఆరాధన వలన మంచి కలుగుతుంది. రుద్రాభిషేకం దుర్గామాతను పూజించాలి. ఈ రాశివారు ఈ సంవత్సరం ఆంజనేయ స్వామి ఆరాధన ,ప్రతి శనివారం వేంకటేశ్వర స్వామి దర్శనం మంచిది.

## సింహ రాశి

**ఆదాయం - 11.** **వ్యయం - 11.**

**రాజపూజ్యం - 03.** **అవమానం - 06.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి ఏకాదశస్థానమైన మిథునరాశి యందు లోహమూర్తిగా ధనవ్యయమును శని సంవత్సరమంతా అష్టమస్థానమందు లోహమూర్తులు గానూ ధననాశము కలుగ జేయునట్లు గాన, రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సంవత్సరమంతా సప్తమ-జన్మ స్థానములందు సువర్ణమూర్తులుగనూ సర్వసౌఖ్యకరమగు ఫలితములిచ్చువారుగనూ సంచరించును. అనేక మార్గాలలో ఆదాయం చేకూరుతుంది. మీ స్వభావంలో ప్రశాంతత పెరుగుతుంది మరియు మీరు మానసికంగా బలంగా ఉంటారు. మీకు అకస్మాత్తుగా చేతికి ధనం అందుతుంది. మీరు పనిచేసే రంగంలో గుర్తింపు లభిస్తుంది. తోబుట్టువులతో సంబంధాలు దృఢంగా ఉంటాయి. వ్యాపారంలో లాభం పెరుగుతుంది. విద్యలో విజయం సాధిస్తారు. తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుంది. మీ ఆరోగ్యం కూడా బాగుంటుంది. ప్రేమ జీవితం ఆహ్లాదకరంగా ఉంటుంది. సింహరాశి జాతకులకు, గురుడు పంచమ, అష్టమాధిపతి ఏకాదశ స్థానం లోనికి వచ్చినపుడు మంచి జరుగుతుంది. ధనాదయం కల్గుతుంది. అవివాహితులకు వివాహం. ప్రేమ సంబంధాలు బలపడతాయి. సంతానం పురోభివృద్ధి సాధిస్తారు. సత్సంతానం కల్గుతుంది. విద్యావిషయాల్లో ముందంజ. రహస్య ధనం అందుతుంది. ఈ సమయం తోబుట్టువులకు కూడా అనుకూలంగా ఉంటుంది మరియు వారితో మీ సంబంధం సజావుగా మారుతాయి. అక్టోబర్ నెలలో శారీరక సమస్యలు పెరుగుతాయి. మీ ఖర్చులు పెరుగుతాయి తదుపరి ఆర్థిక సమస్యలు పెరుగుతాయి. యత్నకార్యాలు ఆలస్య మవుతాయి.

శని అష్టమరాశి సంచార ప్రభావం వ్యవహార ప్రతిబంధకాలు కలగవచ్చు. రుణాన్ని తిరిగి చెల్లించగలుగుతారు. కోర్టు వ్యవహారాలు కలసివస్తాయి. కోర్టు విషయాలకోపం అధిక ధనం వెచ్చించ వలసి వస్తుంది. ఉద్యోగస్తులు పనిచేసేచోట అధిక ఒత్తిడి. సంయమనం పాటిస్తూ స్వయం నియంత్రణను పాటిస్తే, సమస్యలను అధిగమిస్తారు. జూలై మరియు నవంబర్ల మధ్య సహచరులతో ఘర్షణ వాతావరణం ఉంటుంది. కోపోద్రిక్తలకు లోనవడం అవుతుంది. వివాహం మరియు వ్యాపార భాగస్వామ్యాల విషయంలో ముందంజ వేస్తారు. సింహరాశి వారికి రాహు సంచారం 2025 సప్తమస్థానంలో జరుగబోతోంది. రాహువు సంచారం మీకు మిశ్రమ ఫలితాలను ఇస్తుంది. మీకు మరియు మీ జీవిత భాగస్వామికి మధ్య అనేక రకాల అపార్థాలు పెరుగుతాయి, దీనికి మూల్యం చెల్లించవలసి ఉంటుంది. వాణిజ్య వ్యాపారాల మధ్య వ్యాపారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. వ్యాపారానికి సంబంధించి కొన్ని కొత్త ప్రణాళికలను సిద్ధం చేస్తారు. మీరు విదేశీ మాధ్యమాలు మరియు విదేశీ వ్యక్తుల నుండి వ్యాపారంలో సహాయం పొందవచ్చు.

జన్మరాశిలో కేతువు సంచారం కాబట్టి తొందరబాటు నిర్ణయాలు మానసిక హెచ్చుతగ్గులు, ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. వ్యాపార విషయాలు, ఆర్థిక విషయాలు గాడిలో పెడతారు. ఏకాదశ స్థానమందలి గురుడు సామాజిక విషయాలలో పురోగతిని సూచిస్తుంది. జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఆర్థికస్థితి మెరుగు. వ్యాపారాల ద్వారా లాభా లాభాలుంటాయి. కొత్త యి. కొత్త లక్ష్యాలను చాలా సులభంగా సాధించగలరు. ఈ రాశివారు ఈ సంవత్సరం ఆంజనేయ ఆరాధన, హనుమాన్ చాలీసా, ప్రతినిత్యం శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం పఠించుట మేలు కలుగుతుంది.

## కన్య రాశి

**ఆదాయం - 14.** **వ్యయం - 02.**

**రాజపూజ్యం - 06.** **అవమానం - 06.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి దశమ స్థానమైన మిథునరాశి యందు మరియూ శని సంవత్సరమంతా సప్తమస్థానమందు తామ్రమూర్తులు గానూ సామాన్య ఫలితములు కలుగజేయునట్లు గానూ, రాహుకేతువులు వరుసగా మే 18 నుండీ సంవత్సరమంతా షష్ఠ, వ్యయస్థానములందు రజితమూర్తులుగనూ సౌభాగ్యకరమగు ఫలితములిచ్చువారుగనూ సంచరించును. ఆత్మవిశ్వాసాన్ని, ఆశావాహదృక్పథాన్ని పెంచుతుంది. కొత్త ఆదాయ మార్గాలు, ధనం నిల్వ, పదోన్నతి, వ్యాపారస్తులకు వ్యాపారాలు విస్తరిస్తాయి. విద్యా రంగం వారికి నూతన ఆవిష్కరణలు, విజయాలు లభిస్తాయి. జీవిత భాగస్వామితో బంధం దృఢం. ప్రేమవిషయాల్లో జీవితం ఆనందంగా సాగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. గురు సంచారం సమయంలో, అనగా మే నుండి వృత్తి వ్యాపార విషయాల్లో చాకచక్యం, ఉద్యోగ వ్యాపార విషయాల్లో ముందు చూపు విజయం సాధిస్తారు. కుటుంబ సభ్యుల మధ్య పరస్పర ప్రేమ, ఆప్యాయతలుంటాయి. అక్టోబర్ నెలనుంచి ఆర్థిక పరిస్థితి మరింత బలంగా ఉంటుంది. డిసెంబర్ నెల నుండి ప్రతికూల వాతావరణం.

ఈ రాశిలోని ఆర్థికంగా నిపుణులకు బ్యాంకింగుఫైనాన్సు రంగమువారికి షేర్ మార్కెట్టు వడ్డీ వ్యాపారులకు సంవత్సరం పొడుగునా అధిక ఆదాయము వస్తుంది. విశేష గౌరవ ప్రతిష్ఠలు పేరు ప్రఖ్యాతులు కల్గుతాయి. అన్నిరకముల వృత్తుల వారికి ముఖ్యముగా చేనేత, వ్యవసాయదారులకు అధిక ఆదాయం ప్రయోజనాలు సమకూరుతాయి. రాజకీయ నాయకులకు గుర్తింపు వస్తుంది. గత ఏడాది పరిస్థితులకు ప్రస్తుత పరిస్థుతులకు చాలా అనుకూలమైన మార్పు వస్తుంది. ఎప్పటి నుంచో ప్రతిబంధకంగా ఉన్న సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారం వస్తుంది. ప్రేమ వివాహాలు సాధ్యమవుతాయి. శుభయోగాలు సంప్రాప్తత అవుతాయి. బ్యాంకు నుండి రుణం తీసుకుని ఇల్లు కొనే అవకాశాలు ఎక్కువ అవుతాయి. సంతానం వివాహం గురించి మనోచింతన కూడా ఉంటుంది. దూరప్రయాణాలు కలసి వస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు, విదేశీ వాణిజ్యానికి కూడా మంచి సమయం. షష్ఠరాశి గతుడైన రాహువు మరియు వ్యయస్థానమందలి కేతువు సంచారం సాధారణంగా అనుకూలమైనదిగా భావిస్తారు. ఇది రాబోయే సమస్యలను తగ్గిస్తుంది. ఆరోగ్యం విషయంలో కొన్ని సమస్యలు ముఖ్యంగా మోకాళ్ళు సంబంధ నొప్పులు జ్వరం, తీవ్రమైన తలనొప్పి, ఏదైనా ఇన్ఫెక్షన్ మీకు ఇబ్బంది కలిగించవచ్చు. కోర్టు కేసులు అనుకూలంగా మారతాయి. ఆర్థికంగా అభ్యున్నతికి అవకాశం ఉంది. ఖర్చులు తగ్గుతాయి మరియు మీరు డబ్బు పొందగలుగుతారు. గతంలో పెట్టిన పెట్టుబడులు లాభాన్నిస్తాయి. ఆధ్యాత్మిక కేంద్రాలను దర్శిస్తారు. తీర్థయాత్రలకు వెళ్ళే అవకాశం లభిస్తుంది. 9వ ఇంట్లో గురుడు సంచార సమయంలో, సంఘంలో పలుకుబడి.సంపదలో పెరుగుదల, నిలచియున్న పనులన్నీ పూర్తగుట. చేపట్టిన కొత్త ప్రాజెక్టులు సత్ఫలితాలు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా వ్యాపారం ద్వారా లాభాలు. ఈ కాలంలో అత్తమామలు సహకరిస్తారు. మానసిక ఒత్తిడి స్థాయి తగ్గుతుంది. వ్యాజ్యాలు మీకు అనుకూలంగా పరిష్కారమవుతాయి. ఈ రాశివారు ఈ సంవత్సరం గణపతి, దుర్గ ఆరాధనలు చేయుట వలన దోషం తొలగి మేలుకలుగును.

## తుల రాశి

**ఆదాయం - 11.** **వ్యయం - 05.**

**రాజపూజ్యం - 02.** **అవమానం - 02.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి భాగ్యస్థానమైన మిథునరాశి రజితమూర్తి గామా మరియూ శని సంవత్సరమంతా షష్ఠ స్థానమందు సువర్ణమూర్తిగనూ అత్యద్భుత ఫలితములను కలుగ జేయునట్లుగనూ, రాహుకేతువులు వరుసగా మే 18 మండి పంచమ, ఏకాదశ స్థానములందు సంవత్సరమంతా లోహమూర్తులుగన సామాన్య ఫలితముల నిచ్చును. సానుకూలమైన ఫలితాలు ఆశించవచ్చు. ఆత్మ విశ్వాసం, సహనం కలిగి స్వభావంలో సున్నితత్వాన్ని కలిగి ఉంటారు. ఆదాయానికీ సంబంధించిన ఖర్చు. ఉద్యోగం చేసేవారి కృషికి తగిన గౌరవం ఉంటుంది. ఆన్ లైవ్ వ్యాపారాలు ప్రయోజనకారిగా ఉంటాయి. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు తోబుట్టువులతో సంబంధాలు సంతృప్తి కరంగా ఉంటాయి. పుష్కలమైన ఆరోగ్యాన్ని కలిగి ఆశావాహంగా ఉంటారు. ధార్మిక కార్యక్రమాలలో తరచుగా పాల్గొంటారు. ధార్మిక యాత్రలు, తీర్థయాత్రలు ఉంటాయి. కష్టపడి శ్రమించిన తర్వాతే మీరు విజయాన్ని పొందుతారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు వస్తాయి. పరీక్షలలో మంచి ఫలితాలను పొందుతారు. సంతానం ఆనందాన్ని పొందుతారు. సంతానం కలిగే అవకాశాలు ఉంటాయి. కుటుంబ సభ్యులతో మంచి సామరస్య వాతావరణం పెరుగుతుంది.

సంవత్సరారంభం నుండి శని సంచారం అనుకూలమైనదిగా భావిస్తారు. ఎన్నికలలో విజయం సాధిస్తారు. ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తు చేస్తారు. సర్వత్రా ఆధిపత్యం పెరుగుతుంది. వృత్తి ఉద్యోగాలలో నిజాయితీగా పనిచేసి అందరి మన్ననలను పొందుతారు. వ్యాధినిర్మూలన అవుతుంది. సాంఘికంగా ప్రతిష్ఠ వస్తుంది. జూలై మండి నవంబర్ వరకు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఆరోగ్య విషయానికొస్తే ఉదర సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెడతాయి, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ ఉద్యోగం, పని మరియు జీవన సమతుల్యత మరియు శారీరక ఆరోగ్యం. పంచమ స్థానంలో రాహువు సంచారం వలన మంచి ఫలితాలను ఇస్తుంది. సృజనాత్మకంగా ఆలోచించి కష్టంగా ఉండే పనిని సులభంగా చేయగలుగుతారు. మీ తెలివితేటలు అభివృద్ధి చెందుతాయి. మీ జ్ఞాపకశక్తి పదునుగా ఉంటుంది. మీరు విద్యలో బాగా రాణించగలుగుతారు. జీవన సాఫల్యాన్ని పొందుతారు. డబ్బు సంపాదించడానికి కొత్త మార్గాలను అన్వేషించవచ్చు కానీ, బెట్టింగ్, జూదం, లాటరీ వంటి వాటికి దూరంగా ఉండాలి. అన్నిరకాల వ్యాపారస్తులకు, నాటక, సినీ, సంగీత, లలిత కళారంగం వారికి గతం కంటే అనుకూల సమయం. ఏకాదశ స్థానమందు కేతువు పంచారం కూడా శు భప్రదంగా భావించవచ్చు. కాబట్టి ఇది మీకు ప్రయోజనకరంగా ఉండే అవకాశం ఉంది. ఇదిమీ ఆదాయాన్ని పెంచుతుంది. ఇది ప్రేమ వ్యవహారాలకు అనుకూలంగా ఉండే అవకాశం లేదు మీ సీనియర్ల మద్దతు మీకు లభిస్తుంది. కార్యాలయంలో మీ ఆధిపత్యం పెరుగుతుంది. మీ పెద్ద తోబుట్టువులతో మీకు కొంచెం అసౌకర్యంగా అనిపించవచ్చు. వారి ఆరోగ్య సమస్యలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చు, ఈ రాశి వారు ఈ సంవత్సరం శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం , గణపతి ఆరాధనలు చేయుటచే సమస్యలను అధిగమించి సత్ఫలితాలను పొందుతారు.

## వృశ్చిక రాశి

**ఆదాయం - 2.** **వ్యయం - 14.**

**రాజపూజ్యం - 05.** **అవమానం - 02.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి అష్టమ స్థానమైన మిథునరాశి యందు సువర్ణమూర్తిగా పుష్కలమైన ఆయుర్దాయము ఆరోగ్యము ఉన్నత ఆలోచనలతో ఉత్తమ ఆశయములు నెరవేరునట్లు ఫలితములనిచ్చును. శని సంవత్సరమంతా పంచమ స్థానమందు రజితమూర్తిగానూ సౌభాగ్యకరముగా ఉండునట్లు గత సంవత్సరంలో అనుభవించిన పాట్లు తొలగునట్లునూ జీవతాశయసిద్ధి కల్గ సత్ఫలితములనిచ్చును. రాహుకేతువులు వరుసగా మే 18నుండి వత్సరమంతా చతుర్థ, దశమ స్థానములందు తామ్రమూర్తిగా ఈసమయానికి ఉద్యోగం స్వల్పప్రయత్నంతో పొందుట లేక ఒక ఉద్యోగంలో స్థానభ్రంశం వచ్చి తదుపరి ప్రయత్నములో కృత కృత్యులగుట జరుగును.

వృశ్చికరాశి జాతకులకు ధనపంచమాధిపతి 8ట గురు సంచారం అనుకూల మైనదికాదు, వత్సరారంభంలో వచ్చిన ఉద్యోగం పోగొట్టుకోవడం కొంతకాలం దైన్యమైన పరిస్థితిని అనుభవించి తిరిగి పొందుతారు. పనిచేసేచోట కొంత ఒత్తిడి ఆటంకాలు ఎదుర్కొంటారు. తలపెట్టిన పనులు నిలిచిపోతాయి. ఆరోగ్యం క్షీణించడం ఖర్చులు పెరుగుతాయి. విదేశీ ప్రయాణాలు అనుకూలిస్తాయి. అక్టోబర్లో . భాగ్యస్థాన సంచారం నిలచిన అన్ని పనుల్లో విజయాన్ని తెస్తుంది. అదృష్టం తెచ్చిపెడుతుంది. డిసెంబర్లో సంపదను సుస్థిరం చేసుకోవడం, వ్యాపారస్తులు కొనుగోళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. ఈ రాశి వారందరూ ఆరోగ్యం గురించి శ్రద్ధ అవసరం. కోర్టు సంబంధించిన ప్రతిబంధకములు ఎదురవుతాయి. లక్ష్మి నరసింహస్వామి వారికి అభిషేక అర్చనాదులు చేయడం వలన సమస్యల నుండి బయటపడుటకు అవకాశం ఉంది. గురుడు అష్టమ స్థానం సంచారం సానుకూల వాతావరణాన్ని అదృష్టాన్ని ఆశావాద దృక్పథాన్ని కలిగిస్తుంది. సంతానం గురించి కొంతమేరకు ఆందోళన ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. వ్యాపారస్తులు తమ ఆదాయాన్ని పెంచుకుని పురోగమించ గల్గుతారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు కొంత మేరకు ప్రయోజనాన్నిస్తాయి. సత్కళత్రాన్ని పొందుతారు. వృత్తి విషయాలు ఆశాజనకంగా ఉంటాయి. వివిధ మార్గాల్లో సంవదను పొందగల్గుతారు. తెలివితేటలతో ఇతరులను గెలుస్తారు. ఆయుర్వృద్ధి అవుతుంది. జీవనంలో పరిపక్వత వస్తుంది. ప్రతీ విషయాన్నీ లోతైన విశ్లేషణతో అధ్యయనం చేస్తారు. మంచి ఆలోచనలు కలిగి, మంచితనాన్ని పెంపొందింప జేస్తారు. మీవిషయ పరిజ్ఞానం ఉపయోగించి సమస్యలను సులభంగా పరిష్కరించగల్గుతారు. రు. మీ వారసత్వ సంపద వృద్ధి అవుతుంది. లక్ష్మీనరసింహ స్వామి వారి దీక్ష లేక ఉపాసన తీసుకుని ఆరాధిస్తే బలహీనతలను సవాళ్లను అధిగమించి అన్నిటా జయం కలుగుతుంది.

రాహు సంచారం ప్రభావం వలన ఛాతీ ఊపిరితిత్తుల సంబంధ సమస్యలు ఎదురవుతాయి. కుటుంబ వాతావరణం కొంతమేరకు అసమతుల్యతకు లోనవుతుంది. వృశ్చికరాశి వారికి, కేతువు దశమస్థానంలో యుండుట వలన

# శ్రీ విశ్వవసు నామ సంవత్సరం

మిశ్రమ ఫలితాలను ఇస్తుంది. ఉద్యోగ విషయాల్లో ఉద్రిక్తత, సంఘర్షణలు ఉంటాయి. కుటుంబ సభ్యుల మధ్య మాత్రం ప్రేమ అభిమానాలు వెల్లివిరుస్తాయి. ఆనందం ఉంటుంది. వృత్తి వ్యాపారాలు మిశ్రమంగా సమతుల్యంగా ఉంటుంది. ఈ రాశివారు ఈ సంవత్సరం గణపతి, సుబ్రహ్మణ్య ఆరాధన శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేసుకుంటే కొంత ప్రగతి పథంలో ఉంచుతుంది.

## ధనుస్సు రాశి

**ఆదాయం - 05.** **వ్యయం - 05.**

**రాజపూజ్యం - 01.** **అవమానం - 05.**

వీరికి గురుడు మే15 నుండి సప్తమస్థానమైన మిథునరాశి యందు మరియూ శని సం□రమంతా అర్ధాష్టమస్థానమందు లోహమూర్తులు గానూ ధననాశము కలుగ జేయునట్లు గానూ, రాహుకేతువులు వరుసగా మే 18నుండి సం□రమంతా తృతీయ, భాగ్యస్థానములందు రజితమూర్తులుగనూ ప్రణాళికతో కార్యసాధన, సౌభాగ్యకరమగు ఫలితములు, నూతనమైన ఆలోచనలతో అధికారం వచ్చునట్లుగా ఫలితములిచ్చును.

ఔషధ వ్యాపారులకు ప్రోత్సాహకర కాలం, పరిశోధన రంగ సంబంధవ్యక్తులు మాతన విషయములను ఆవిష్కరించి ప్రభుత్వ మన్ననలు. కళత్ర స్థానమందు గురుడు కళత్రంతో సంబంధాలను మెరుగుదల, ఆర్థికవృద్ధి, సానుకూలతను పొందుతారు. వ్యాపార భాగస్వామ్య విషయాల్లో ఆనందం, భూమి కొనుగోలు అమ్మకం సంబంధ లావాదేవీల వలన లాభపడతారు. ప్రణాళికతో ముందుచూపుతో లాభాలు. అక్టోబర్లో తలనొప్పి, ఉదరసంబంధ, నోటిపూత, తలనరములు, మెడ వరములు, కండరాల సంబంధించి స్వల్ప రుగ్మతలుంటాయి. ఈ సమయంలో గురువారం శెనగలు దానం చేస్తే స్వస్థత కలుగుతుంది. డిసెంబర్లో వైవాహిక సంబంధాలలో పరస్పర అవగాహన. వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలు మెరుగవుతాయి.

ఈరాశివారు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతుంటే చతుర్ధ స్థానంలో శని సంచారం ఆనందదాయకమవుతుంది. లేకపోతే మత్తుమందులు, జూదములు బెట్టింగు వంటి అసాంఘిక అనైతిక వ్యాపారాలలో పట్టుబడే అవకాశం ఉంది. జూలై నుండి నవంబర్ మధ్య, ఛాతీ, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడకుండా శ్రద్ధ అవసరం. కుటుంబం మరియు తల్లిదండ్రులు, స్వంత గృహం ఏర్పాటుకోసం చేసుకునే ప్రయత్నాలలో విఫలం కావచ్చు. తల్లిదండ్రులు ఆరోగ్య విషయం అంతంతగానే ఉంటుంది. తృతీయ స్థానమందలి రాహువు ధైర్యంతో ఎంతటి కార్యాన్నైనా అవలీలగా సాధించగలిగే శక్తి ఉంటుంది. కమ్యునికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయి. తోబుట్టువులతో సత్ సంబంధాలు, ధైర్యం మరియు భావ వ్యక్తీకరణలను ఆశావాదంగా ప్రభావితం చేస్తుంది. సృజనాత్మకతతో అన్ని అవకాశాలను చేజిక్కుంచుకుంటారు. మిత్రుల నుంచి మద్దతు పెరుగుతుంది మరియు వారితో సమయం గడపడానికి తరచుగా అవకాశాలు లభిస్తాయి. మీరు స్నేహితులతో సమయం గడపడానికి ఇష్టపడతారు మరియు కుటుంబం మరియు మీ వ్యక్తిగత సంబంధాల కంటే స్నేహితులకే ఎక్కువ సహాయం చేస్తారు. డబ్బును కూడా ఖర్చు చేస్తారు. మీ తోబుట్టువు వల్ల కొన్ని సమస్యలు ఉండవచ్చు, కానీ వారికి మీరు కూడా సహాయం చేయడానికి ప్రయత్నిస్తారు. వక్తృత్వపు పోటీలలో ఆకర్షణగా నిలబడి బహుమతులు గెలుచుకుంటారు.

అదృష్టం కలసివస్తుంది. సాంప్రదాయ భావాలను గౌరవిస్తూ సుదీర్ఘ తీర్థయాత్రలు చేస్తారు. ధార్మిక ప్రదేశాలపై ఎక్కువగా అభిరుచి కల్గియుంటారు. సాధన, ధ్యానం, ప్రాణాయామం వంటి కార్యక్రమాలను అవలంబిస్తారు. వృత్తి వ్యాపారాలలో ఘర్షణలు ఒడిదుడుకులతో ఇబ్బంది పడతారు. స్థానచలన సూచన కూడా లేకపోలేదు. ఈ రాశివారు ఈ సంవత్సరం గురువారనియమములు పాటిస్తూ మాస శివరాత్రి నాడు రుద్రాభిషేకములు చేయించుకోవాలి. శివ అష్టోత్తరశతనామావళి, విష్ణు సహస్రనామ పారాయణం చేయుట మంచిది.

## మకర రాశి

**ఆదాయం - 08.** **వ్యయం - 14.**

**రాజపూజ్యం - 04.** **అవమానం - 05.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి షష్ఠస్థానమైన మిథునరాశి యందు సువర్ణమూర్తిగానూ చక్కని స్వస్తతను స్వచ్ఛమైన ఆరోగ్యాన్ని శత్రుజయాన్ని కల్గిస్తుంది. మరియూ శని సంవత్సరమంతా తృతీయస్థానమందు తామ్ర మూర్తులు గానూ సామాన్యఫలితములు కలుగ జేయును. రాహుకేతువులు వరుసగా మే 18 నుండి సంవత్సరమంతా ధన, అష్టమ స్థానములందు సువర్ణమూర్తిగా సౌభాగ్యకరమగు ఫలితములిచ్చును.

వివేకవంతులు మరియు ఉదార స్వభావులుగా మార్పుచెందుతారు. జనాదరణ పొంది గంభీరమైన వారుగా మిమ్ములను అందరూ ఇష్టపడతారు. శత్రువులపై జయకేతనం ఎగరవేస్తారు. కుటుంబం వృద్ధి చెందుతుంది. ఖరీదైన గృహంలో సేవకులు మరియు అందమైన అలంకరింపబడిన ఇంట్లో నివసిస్తారు. వైద్య, విద్యకు సంబంధించిన విషయాల్లో పోటీ పరీక్షలలో రాణిస్తారు. మీ వృత్తి ఉద్యోగాలలో మంచి ఫలితాలను పొందుతారు. మీరు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. కడుపు మరియు అజీర్ణం, జీర్ణవ్యవస్థకు సంబంధించిన సమస్యలు కొంతమేరకు అనారోగ్యాన్ని కలిగిస్తాయి. వైద్య ఖర్చులు కూడా పెరుగుతాయి. అక్టోబర్లో ఆర్థికంగా పురోభివృద్ధి ఉంటుంది. జీవిత భాగస్వామికి మద్దతు లభిస్తుంది. వైవాహిక సంబంధాలలో పురోగతి ఉంటుంది. అవివాహితులకు వివాహం అవుతుంది. జీవిత భాగస్వామి నుంచి పూర్తి మద్దతు లభిస్తుంది. వ్యక్తిగత విషయాల్లో సరైన నిర్ణయం తీసుకునే సామర్థ్యం ధీటుగా శత్రువులను ఎదుర్కొనే సామర్థ్యం ఉంటుంది. వృత్తి వ్యాపారం కూడా పురోగతి చెందుతుంది. ఉద్యోగంలో పదోన్నతి పొందే అవకాశాలు. డిసెంబర్ నెలలో ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.

తృతీయ స్థానమందలి శని సంచారం అత్యంత సానుకూల ఫలితాలను ఇస్తుంది. సంవత్సరం పొడవునా ప్రయాణాలు చేస్తారు. విదేశీ ప్రయాణాలు కూడా చేయవచ్చు ఉద్యోగ విషయంలో బదిలీ తప్పదు. మతపరమైన విషయాలలో ఆసక్తి పెంచుకుంటారు. తోబుట్టువులకు ఆరోగ్య సమస్యలు, కానీ వారితో మీ సంబంధం సుహృద్భావంగా ఉంటుంది. మీ సంతానం పురోగతి సాధిస్తారు. మీస్నేహసంబంధాన్ని విస్తరించుకుంటారు. సృజనాత్మకతతో సమయస్ఫూర్తితో తెలివితేటలతో అనేక వ్యవహారాల్లో విజయం సాధించి అందరినీ ఆకట్టుకుంటారు. జూలై – నవంబర్ల మధ్య ఉదర సంబంధ ఆరోగ్య సమస్యలు తదుపరి స్వస్థత కల్గుతుంది. మీ రాశి నుండీ 2వ ఇంట్లో రాహువు సంచారం. ప్రజలను ఆకట్టుకునే చాలా పనులు చేస్తారు. మీకు ఆహారానికి సంబంధించిన సమస్యలు లేదా శారీరక సమస్యలు కల్గుతాయి. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి.

కేతు ప్రభావం 8వ స్థానంలో మానసిక హెచ్చుతగ్గులు. ఊహించని ధనలాభం. శారీరక సమస్యలు, వాత, పిత్త సంబంధిత సమస్యలు. సాధన, ఆధ్యాత్మికతలో ఎక్కువగా నిమగ్నం. ఈ రాశివారు ఈ సంవత్సరం ప్రతి శనివారం శ్రీ వేంకటేశ్వరుని సుప్రభాతం మీరు పఠించినా శ్రద్ధతో విన్నా కొంత మేలు కలుగుతుంది అలాగే శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం చేసుకోవాలి.

## కుంభ రాశి

**ఆదాయం - 08.** **వ్యయం - 14.**

**రాజపూజ్యం - 07.** **అవమానం - 05.**

ఈరాశి వారికి గురుడు మే15 నుండి పంచమస్థానమందు తామ్రమూర్తి సామాన్య ఫలములను, మరియూ శని సంవత్సరమంతా ధనస్థానమందు సువర్ణ మూర్తిగా సర్వాశుభములను కలుగజేయును. రాహుకేతువులు వరుసగా మే 18నుండి సంవత్సరమంతా జన్మ సప్తమస్థానములందు లోహమూర్తులుగానూ అపరిష్కృత సమస్యలు, వ్యవహారప్రతిబంధకములు కలుగునట్లు సామాన్య ఫలితముల నిచ్చును. ఈ రాశివారు గతం కంటే భిన్నంగా నూతన ఒరవడిని కలిగి ఆదాయ మార్గాలను పెంచడం ద్వారా ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిస్తారు. ఉద్యోగం ఆశించే వారికీ వచ్చిన ఉద్యోగం లభిస్తుంది. విద్యార్థులు సృజనాత్మక రంగంలో విజయం సాధిస్తారు. జీవిత భాగస్వామితో సంబంధాలు దృఢంగా ఉంటాయి. సంతానానికి అనుకూలమైన సమయం. ఆరోగ్యం బాగుంటుంది. యువతను ఆకర్షించే వస్త్రములు, పదార్ధములను వండించి సరఫరా చేయు కేటరింగు, కాస్మెటిక్, రవాణారంగ వ్యాపారాలు వీరికి బాగా కలసి వస్తాయి. ఈ రాశివారికి ద్వితీయ లాభాధిపతి పంచమ స్థానమందు సంచారం ధనసంపాదనకు బలమైన అవకాశాలను ఇస్తుంది. ఆర్థికంగా పురోభివృద్ధి వస్తుంది. ప్రణాళికల్లో విజయం సాధిస్తారు. యత్నకార్యసిద్ధి అవుతుంది. వివిధ ఆదాయమార్గాల ద్వారా ధనం ఇబ్బడి ముబ్బడిగా వస్తుంది. ఉద్యోగవిషయాలు చూస్తే కోరుకున్న హోదా గల ఉద్యోగావకాశం ఉంది.

పంచమస్థానంలో ఉన్న గురుడు భాగ్య, ధనుస్సు మరియు జన్మరాశిని వీక్షించుట వలన ముఖ వర్చస్సు, శరీర సౌష్ఠవం పెరుగుతుంది. సంతానం సృజనాత్మకంగా ఉన్నతవిద్యలలో బాగా రాణించడంతో బాటు సంస్కారవంతమైన సంతానంగా రూపు దిద్దుకుంటారు. ఉన్నత విద్యలలో రాణించి సమాజానికి కుటుంబానికి ప్రయోజవకారులుగా మారతారు. అక్టోబర్ నెలాఖరు నుంచి స్వల్ప ఆరోగ్య సమస్యలు రావడంతోబాటు ఖర్చులు కూడా పెరుగుతాయి. తదుపరి డిసెంబర్నెల నుండి ఆర్థిక సవాళ్లు, ఆరోగ్య సమస్యలపై దృష్టి రెండింటిలోనూ జాగరూకత వహించగలరు.

శని కుంభరాశికి మాతృ గృహ వాహన సౌఖ్య విషయములను ప్రభావితం చేసే చతుర్ధ స్థానమును, ఆయువును సూచించే అష్టమస్థానమును మరియు లాభస్థానమును వీక్షించుటచే ఈ సంవత్సరంలో ధనమును వీలా సంపాదించాలో అనుభవపూర్వకంగా తెలుసుకుని సంపాదించుట, బహుపరిశ్రమ చేసి సంపదను కూడబెట్టడంలో విజయం సాధిస్తారు. ఇతరదేశముల ద్వారా బహుళజాతి సంస్థల ద్వారా విదేశీ వ్యాపారాల ద్వారా ఇబ్బడిముబ్బడిగా ధనం కూడబెడతారు. స్థిరాస్థి క్రయవిక్రయాల వల్ల లాభపడేతారు. జీవిత భాగస్వామికి కొన్ని ఆరోగ్య సమస్యలు ఉంటాయి. జూలై మరియు నవంబర్ మధ్య, కుటుంబంలో కొంత సమతుల్యత లోపిస్తుంది. అయితే కష్టపడి కుటుంబాన్ని ప్రగతి మార్గంలోనికి నడుపుతారు. వీరికి జన్మరాశిలో రాహు సంచారం ప్రత్యేకంగా ఉంటుంది. ముఖ్యంగా మీ ఆలోచన మరియు అవగాహనా శక్తిని ప్రభావితం చేస్తుంది. జన్మరాశిలోని రాహువు వలనసరైన నిర్ణయాలు తీసుకోలేరు. అనాలోచితంగా ఏ నిర్ణయమైనా తీసుకునే అవకాశం ఉంది. ఇది ప్రతి పనిలో తొందరపాటును సూచిస్తుంది. ఆ పనులలో ఆటంకాలు ఏర్పడే అవకాశం ఉంది. వ్యవహార ప్రతిబంధకాలు కొన్ని విషయాలలో ఎదురయ్యే అవకాశం ఉంది. సప్తమ స్థానంలో కేతువు సంచారం అంత తేలికగా తీసుకోకూడదు. అహంకారం వదలి భార్య మరియు వైవాహిక జీవితంపై దృష్టి సారించి పరస్పర అభిమానం గౌరవం చూపాలి. ఈ రాశివారు ఈ సంవత్సరం నిత్యం దుర్గామాతను ఆరాధించుట వలన ఇక్కట్లు తొలగుతాయి. ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పఠించుట మరియు ప్రతి సోమవారం శివారాధన చేయుట వలన ఉపశమనము కల్గును.

## మీన రాశి

**ఆదాయం - 05.** **వ్యయం - 05.**

**రాజపూజ్యం - 03.** **అవమానం - 01.**

ఈ సంవత్సర ఆరంభంలో వీరు ఆర్థిక శారీరిక మానసిక ఒత్తిడికి గురవుతారు. మిశ్రమ ఫలితా లుంటాయి. ఒకవైపు పరస్పర సామరస్యం అవగాహన లోపం వలన కుటుంబపరమైన సమస్యలను ఒత్తిడులను అధిగమిస్తూనే అదే సమయంలో విద్యా ఉద్యోగ విషయాల్లో వృత్తి రంగంలో మంచి విజయాలను సాధించగలుగుతారు. ప్రతీ పనిని పూర్తి శ్రద్ధతోచేస్తారు. అయితే, మంచి పనులకు ధనం వెచ్చిస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది మరియు మే నెలాఖరు నాటికి స్థాన చలనం కలుగుతుంది. అక్టోబర్ నెలలో గురుడు పుత్రస్థానమైన పంచమ స్థానసంచారంలో ఉన్నప్పుడూ సంతానానికి, ఆర్థిక పురోభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది. అవగాహనలోపం వలన డిసెంబర్లో కుటుంబ సమస్యలు పెరుగుతాయి. ఎదురీదే పరిస్థితి. అయితే అన్నింటా సర్దుకుని అధిగమిస్తారు.

ఈరాశి వారికి ఏలినాటి శనిప్రభావం ఉన్ననూ క్రమశిక్షణ, నియంత్రణ, సచ్ఛీలతలను ఆచరించడంచే సత్ఫలితాలు పొందుతారు. ఆధ్యాత్మికంగా ఎదుగుదల, దైవబలం ఎంతటి కష్టతరమైన పనైనా సాధించగల్గు సత్తాకల్గి కార్యసాధకు లవుతారు. అలాగే సోమరితనం, పమలు వాయిదావేయడం, నిర్లిప్తత కలగటానికి అవకాశం లేకపోలేదు. ఆశావాహంగా లక్ష్యంతో ఉంటే అన్నిటా సాధించగల్గుతారు.

సోదర సోదరీమణులను ఆదరించి వారి అభిమానాన్ని పొందుతారు. వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు ఉంటాయి. జీవిత భాగస్వామికి ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెడతాయి. వారితో మీ సంబంధం అంతంతమాత్రంగా ఉంటుంది. నూతన వ్యాపారాలకు ఇది మంచి సమయం. కొత్త వ్యక్తులతో వ్యాపార సంబంధాలు ఏర్పరచుకుంటారు. వృత్తి వ్యాపారాలలో లాభం చేకూరుస్తుంది. వ్యాపారం కోసం దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించడం మీకు కలసివస్తుంది. మీ అవగాహనతో పనిచేయడం మరియు కష్టపడి పనిచేయడం వల్ల కూడా మీరు ప్రయోజనం పొందుతారు, కానీ మానసిక ఒత్తిడి ఉంటుంది. జూలై–నవంబర్ మధ్య కాలంలో మానసిక ఒత్తిడితో శారీరక సమస్యలు పెరుగుతాయి. వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వేధిస్తుండడం, వైద్య ఖర్చులు పెరగడం, అస్తిమిత పరిస్థితి వృధా ధనవ్యయానికిదారి తీయొచ్చు. మీరు విదేశాలకు వెళ్ళగలుగుతారు. సముద్ర జల ఉత్పత్తుల ఎగుమతి దారులు అధిక ధనం సంపాదిస్తారు. షష్ఠ స్థానంలో కేతువు సానుకూల ఫలితాలనిస్తుంది. ఉద్యోగాలు చేసేవారికి ఉన్నతులు కల్గుతాయి. రైస్ మిల్లు వ్యాపారులు వృత్తి విషయాల్లో సులువుగా సవాళ్లను అధిగమించి విజయం సాధిస్తారు. వ్యాపారస్తులకు నూతన పథకాలద్వారా స్వావలంబన ఏర్పడి ఆదాయం పెరుగుతుంది. ఈ రాశివారు ఈ సంవత్సరం

ప్రతి శనివారం ఆంజనేయ ప్రార్ధనలు చేయడం, సుందరకాండ పారాయణ చేయడం వలన మేలు కలుగుతుంది.

శ్రీ శుభం భూయాత్.

